
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 12 ఆగస్టు 2025

# రాప్తాడు నియోజకవర్గం లో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం

- ప్రతి గ్రామంలోనూ 23 కమిటీలు ఒక్కో కమిటీలు ఐదు మంది సభ్యులు తప్పనిసరిగా ఉండాలి..!
- వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తా..!
- " కార్యకర్తలతో కాఫీ" కార్యక్రమాన్ని త్వరలోనే చేపడుతా..!
- తొలగించిన ఓట్లపై నిఘా ఉంచి తొలగించిన ఓట్లను, కొత్త ఓట్లను ఓటర్ల జాబితాలో చేర్చండి..!
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండి పోరాడి విజయం సాధిద్దాం..



రాప్తాడు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
"బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం ఈరోజు రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో నిర్వహించిన సమావేశం లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ.

రాష్ట్ర రాజకీయల్లో విశేష చర్చకు కారణమైన అంశం ఈవీఎంలతో గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలను మోసం చేస్తూ, వాగ్దానాలు అమలు చేయకుండా దారుణ పాలన సాగిస్తోందని విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీతో కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని, ఈ మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.

అనంతపూర్ రూరల్ మండలానికి పీఏబిఆర్ ద్వారా 90 కోట్లతో పైప్‌లైన్ పనులు వైస్సార్సీపీ హయాంలో 80 శాతం పూర్తి అయినా, మిగతా 20 శాతం ఎందుకు పూర్తిచేయలేకపోతున్నారో ప్రశ్నించారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేసి రైతులను అన్యాయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ హయాంలో కూలీలు రైతులుగా మారితే, చంద్రబాబు %-% సునీత పాలనలో రైతులు తిరిగి కూలీలుగా మారుతున్న దుస్థితి ఏర్పడిందని తీవ్ర విమర్శలు చేశారు.

కమిషన్ల కోసం కక్కుతి పడే ఎమ్మెల్యే సునీత కనీసం ప్రజల సమస్యలపై నోరు కూడా మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మానభంగాలు, దొంగతనాలకు తట్టుకుని పోరాడిన రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని గర్వంగా పేర్కొన్నారు..

ప్రతి గ్రామంలో 23 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక్కో కమిటీలో కనీసం ఐదుగురు సభ్యులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తానని, త్వరలోనే "కార్యకర్తలతో కాఫీ" కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని తెలిపారు..

తొలగించిన ఓట్లపై నిఘా ఉంచి, వాటిని తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చడం, కొత్త ఓట్లను చేర్చడం వంటి బాధ్యతలను పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎన్నికలకు సిద్ధమై, బలమైన పోరాటం చేసి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు

## ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి... ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



అనంతపురం, ఆగష్టు 11 (అనంత ప్రభ)
సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు.

సోమవారంఉదయంఅనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా నిర్వహించిన మోటార్ బైక్ ప్రదర్శన ర్యాలీని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.

స్థానిక రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్) విశ్రాంతి అతిథి గృహం నుండి మోటార్ బైక్ ర్యాలీ బయలుదేరి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు కొనసాగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగసిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కూడాఎంతో ఉత్సాహంగామోటర్ బైక్ లనునడుపుతూఆహుతులనుఉత్తేజపరిచారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడంజరుగుతున్నట్లు తెలిపారు. మనఅనంతపురం జిల్లాలో కూడా తిరంగా యాత్ర, తిరంగా సెల్ఫీలు, తదితర తిరంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానేడు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించడంజరిగిందన్నారు.

ముఖ్యంగా హర్ ఘర్ తిరంగా అనేది తిరంగను ఇంటింటికి చేరతీసేందుకు ప్రజలను ప్రోత్సహించడానికి అలాగే భారతదేశస్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈకార్యక్రమాన్నిరూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో భాగంగా ప్రజలను ఉత్తేజ పరచడంతో పాటు పాఠశాలలు,కళాశాలలో ఉన్న విద్యార్థులకు దేశభక్తి గేయాలుచిత్రలేఖనం,వ్యాస రచన పోటీలు కూడా జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాప్రభుత్వయంత్రాంగంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరుగుతున్నందున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పిలుపు నిచ్చారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్ లో ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి జయ కుమార్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఈ ఈ లు షాకీర్, చంద్రశేఖర్, బి.ఎల్. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ కోసం హెూం మంత్రి అమిత్ షాని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

- కేంద్ర మంత్రి, ఏపీ ఎంపీలతో కలిసి అమిత్ షాకి విజ్ఞప్తి
- ఆర్డీటీకి విదేశీ విరాళాల అంశంపై చర్చ
- జిల్లాకు ఆర్డీటి అందిస్తున్న సేవల గురించి వివరించిన నేతలు
- సానుకూలంగా స్పందించిన హెూం మంత్రి అమిత్ షా



అనంతపురం, ఆగష్టు 11 (అనంత ప్రభ)
అనంతపురం.ఉమ్మడి జిల్లా కూటమి యమ్.యల్.ఏ.లు మరియు యమ్.పి.లుకలసి ఢిల్లీ లొ కేంద్ర మంత్రి అమిత్ షా తో ఆర్డీటీ సంస్థకు ఏఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. గత కొన్ని నెలలుగా ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోవడంతో ఆ సంస్థ అందించే సేవా కార్యక్రమాలపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు స్పందించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు ఈ విషయంపై విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇది ఇంకా పెండింగ్ లో ఉండటంతో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ లు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఏపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ నందు టి.డి.ఎల్.పి నేత లావు కృష్ణదేవరాయలు మరియు ఏ.పీ ఎంపీలతో భేటి అయ్యారు. ముందుగా ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలకు వివరించారు. అనంతరం హెూం మంత్రి అమిత్ షాను ప్రత్యేకంగా కలిశారు. గత 50ఏళ్లుగా తీవ్ర కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఇక్కడ ప్రజల జీవన విధానం వారు తెచ్చిన మార్పులు.. ప్రస్తుతం కొనసాగుతున్న వైద్యం, విద్యకు సంబంధించిన సేవా కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యేలు కూలంకశంగా వివరించారు. ఆర్డీటీ సేవలు ఆగిపోతే జిల్లాలో కొన్ని వేల కుటుంబాలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా.. అది పెండింగ్ లో ఉందని తెలియజేశారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డీటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూలమైన నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఆర్డీటీ అందించే సేవల గురించి అమిత్ షాకు పూర్తి స్థాయిలో వివరించామన్నారు...

## శింగనమల మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం



శింగనమల, ఆగష్టు 11 (అనంత ప్రభ)
చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్... సూపర్ సిక్స్ హామీలపై ప్రజల్లోకి వెళ్లిన శింగనమల మండల వైఎస్సార్సీపీ నాయకులు:-

ఇంటింటికీ చంద్రబాబు మోసం... ప్రజలకు గుర్తు చేస్తున్న వైఎస్సార్సీపీ..! మాజీ మంత్రి సాకే శైలజనాథ్ , నేతృత్వంలో చంద్రబాబు మోసాలపై ఇంటింటి చైతన్య యాత్ర

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, హాజరయ్యారు.

శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజనాథ్ పిలుపుమేరకు, వైఎస్ఆర్సిపి శింగనమల మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికీ చంద్రబాబు మోసం మోసపూరిత హామీలు రీకాలింగ్" కార్యక్రమం మండల కేంద్రంలోని 1 వార్డు నుంచి 12 వరకు కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని అవాస్తవాలపై అవగాహన కల్పించారు.ప్రజలను మళ్ళీ మోసం చేయడానికి టీడీపీ యత్నిస్తున్నట్లు నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమంలోలి వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త ఎం వీరాంజనేయులు, మండల సీనియర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, మండల కన్వీనర్ పూల ప్రసాద్,వైఎస్ఆర్సిపి నాయకులు, జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగ నాయకులు ,మహిళా నాయకులు, పార్టీ అభిమానులు, సోషల్ మీడియా సైనికులు,తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు నుండి ఆత్మకూరు కు ఆర్టీసీ బస్సు నడపండి



కూడేరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
కూడేరు నుండి ఆత్మకూరు కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పి. నారాయణపురం, కరుట్లపల్లి, కడదరకుంట, యాలేరు గ్రామ పెద్దలు సోమవారం రోజున అనంతపురం డిపో మేనేజర్ ను మరియు ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులులు కలిసి వినతిపత్రం అందజేశారు.కూడేరు మండలం నుండి ఆత్మకూరు మండలంలోని విద్యార్థులు పలు గ్రామాల్లోని పాఠశాలలకు జిల్లా కేంద్రంలోని కళాశాలకు వెళ్లేందుకు నానా అవస్థలుపడుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం మూడు ట్రిప్పులు నడపాలని కోరారు.డిపో మేనేజర్ వెంటనే స్పందించి మంగళవారం రోజున తమ సిబ్బందిని పంపి సర్వే చేసి వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరణ చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ కుమ్మతీ హనుమంత రెడ్డి, ముత్యాల రెడ్డి, బోయ ఓబులపతి,నారాయణపురం లక్ష్మన్న,కరుట్లపల్లి రమణ తదితరులు పాల్గొనడం జరిగింది

## "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" ఆత్మకూరు మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీమతి బోయ గిరిజమ్మ



రాప్తాడు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ శాసన సభ సభ్యులు శ్రీ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" ఆత్మకూరు మండల స్థాయి సమావేశంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, ఓటు కోసం అపద్దపు హామీల మేనిఫెస్టోని రాష్ట్ర ప్రజలకు ప్రకటించి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నా, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా, హామీలను నెరవేర్చకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కుతుందని తెలియజేశారు. కానీ గత ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ క్యాలెండర్ ప్రకారం, చెప్పిన పథకాన్ని, చెప్పిన తేదీకి అమలు చేస్తూ, నేరుగా లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి నగదు జమ చేసేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగులకు అందవలసిన బకాయిలు అందడం లేదని, రైతన్నలకు, మహిళలకు, విద్యార్థులకు, కర్షక-కార్మిక సోదరులకు, ఇలా ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదని తెలియజేసారు. నియోజక వర్గ స్థాయిలో ప్రతి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగనన్న హయాం లో జరిగిన సంక్షేమాన్ని- అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యం.పి.పి, సర్పంచులు, య%శీ%.పి.టి.సి.లు, వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్ మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

AP 4PG 12 08 2025 TUESDAY qxp_Layout 1 12-08-2025 05:35 AM Page 2



## మృతదేహానికి నివాళ్లు అర్పించిన టి డి పి నేత పి జే ఆర్.



గుత్తి, ఆగష్టు 11 (అనంత ప్రభ)
గుత్తి మండలం తురకపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రహాసన్ రెడ్డి ఆదివారం మ-రణించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత, పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు సోమవారం చంద్రహాసన్ రెడ్డి మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రహాసన్ రెడ్డి పి జె ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో తెలుగుదేశం పార్టీ లో ఎంతో కష్టపడ్డారు అన్నారు. ఈరోజు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరంగా ఉ ందన్నారు. తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పదవికి దరఖాస్తు చేసుకోండి



ఆత్మకూరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానములో ఆలయ ధర్మకర్త పదవి కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఒక ప్రకటనలో తెలిపారు . ఆసక్తి కలవారు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం , రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు , అనంతపురం దేవదాయ శాఖ కార్యాలయంలో 20 రోజుల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తలుపూరు,వడ్డుపల్లి గ్రామాలలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



ఆత్మకూరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలో ని తలుపూరు, వడ్డుపల్లి గ్రామాలలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సోమవారం రోజు మీ సమస్య మా బాధ్యత కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, మండల తెదేప నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ప్రజల యొక్క సమస్యలు మీద అర్జీలను స్వీకరించారు.మీ సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని వారన్నారు. తెదేపా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తోందని మండల తెదేపా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, ప్రభుత్వ అధికారులు , ప్రజలు తదితరులు ఉన్నారు

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు అండ



ఆత్మకూరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ నిరుపేదల పట్ల ప్రేమను అనురాగాలను పంచుతూ ఆపదలో ఉన్నవారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలను ఆదుకోవడం జరిగింది. కార్యక్రమంలో సంకేపల్లి చంద్రారెడ్డి, తలపూరు అంకే పెద్దన్న , హరిజన వెంకటేష్, సనప ఎల్లమ్మ, మంగళ శ్రీరామ్ వీరందరికీ తన కుటుంబంలో ఒక పెద్ద కూతురిలా నిలిచి వారికి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరియు మండల ప్రధాన కార్యదర్శి మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

## కుష్టి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్న విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి



కూడేరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని గొటుకూరు వద్ద ఉన్న లెప్రసీ సెంటర్ ను సోమవారం రోజున విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సందర్శించారు. లెప్రసీ సెంటర్ నందు కుష్టు రోగుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి ని కలిసి క్షేమ, సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ నందు కృష్ణారెడ్డి తో కలిసి కాలనీలోని కుష్టి రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## హంద్రీనీవా నుండి పీఏబీఆర్ కు నీటి విడుదల



కూడేరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాహెూబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు హంద్రీనీ నుండి దిగువకు నీటిని విడుదల చేయడంతో సోమవారం రోజున (హెచ్ ఎన్ ఎస్ ఎస్) నుండి 1855 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్. వెంకటరమణ తెలియజేశారు. మోపిడి హెచ్.ఎల్.సి కాలువ ద్వారా పీఏబీఆర్ కు రోజుకు 105 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా పీఏబీఆర్ ప్రస్తుత నీటిమట్టం 3 టీఎంసీలుగా ఉన్నట్లు పెన్న అహెూబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్. వెంకటరమణ తెలియజేశారు.

## ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన ఉమ్మడి జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు..



కళ్యాణదుర్గం, ఆగష్టు 11 (అనంత ప్రభ)
ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 సంవత్సరాలకు పైగా ప్రభుత్వాలకు అనుసంధానంగా ప్రజా సేవల కోసం పరితపిస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సేవలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా ఆర్డిటి సంస్థ నుండి నిరుపేదలకు సేవలు నిలిచిపోయే విధంగా ఉందని అందుకోసం అనంతపురం ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు ఢిల్లీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు ఇతర మంత్రులతో కలిసి ఆర్డిటి సంస్థ సమస్యను పరిష్కరించే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్డిటి సంస్థ నిర్వహిస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలపై కేంద్ర పెద్దలకు వివరిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ బీకే పార్థసారథి కర్నూలు జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు అమిలి నేని సురేంద్రబాబు పరిటాల సునీత దగ్గుపాటి వెంకటప్రసాద్ ఎంఎస్ రాజు ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరాములు తదితరులు కలిసి ఢిల్లీలోని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఇతర మంత్రులతో భేటీ అయ్యారు ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసే విధంగా చూసి తక్షణమే సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు

## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు...



పుట్టపర్తి, ఆగష్టు 11 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు..
జిల్లా వ్యాప్తంగా ఈరోజు సాయంత్రం పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు... జాతీయ/రాష్ట్రీయ రహదారులపై ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు.
ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని... సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచనలు
పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు
మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేసిన పోలీసులు
అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవ-ర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు

## (ఫోక్సో) కేసులో ముద్దాయికి యావ జీవకారా గారా శిక్ష.. రూ 10,000 జరిమానా..



పుట్టపర్తి, ఆగష్టు 11 (అనంత ప్రభ)
హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో
ఓ 8 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులోఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష 10000 జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యమును తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు జైలు శిక్ష 10,000 జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చిన బాబు గారు తీర్పు వెలువరించారు.

హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఈ ఘటనపై హిందూపురం రూరల్ పిఎస్ అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సి ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు.
అప్పటి డిఎస్పి ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్ గారూ, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సి ఐ ఆంజనేయులు గారు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు గారు,నిందితుడి గంగాధర్ కి ఈరోజు యావ జీవ కారాగార శిక్ష , 10,000 జరిమానా తో పాటు సాక్ష్యమును తారుమారు చేసే ప్రయత్నం చేసినంధుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.
పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీ లు కంజక్షన్ , కెవి మహేష్ , సి ఐ శ్రీనివాసులు,అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, , మరియు ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఏపిపి ఈశ్వరమ్మ, సుజన మరియు లక్ష్మీనారాయణ , మరియు కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు
ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ శ్రీమతి
వి.రత్న ఐపీఎస్ గారు అభినందించారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ గారు కేసును సీరియస్ గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేర-స్తుడికి శిక్ష పడేందుకు జిల్లా ఎస్పీ గారు ఎంతో చొరవ తీసుకుని కేసు దర్యాప్తును ముమ్మరం చేయించారు. దీంతో నేరస్తుడికి ఈరోజు యావ జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ గారిని ప్రశంసించారు.

## అశ్రరా కంటి కేర్ హాస్పిటల్ పై దాడి చేసిన ముద్దాయిలు అరెస్ట్

అనంతపురం , ఆగష్టు 11 (అనంత ప్రభ)
సాయి నగర్ లో గల అశ్రరా కంటి కేర్ హాస్పిటల్ పై దాడి చేసిన వారిలో 05 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచడమైనది.

ముద్దాయిల వివరాలు:-
1) శ్రీశైలం శివ శంకర్, కుంటిమద్ది గ్రామము, రామగిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా
2) గండ్లూరి వెంకటరమణ, నాగసముద్రం గ్రామం, సి. కే పల్లి మండలము, శ్రీ సత్యసాయి జిల్లా,
3) మురికి పృథ్వీ, పాపిరెడ్డి పల్లి గ్రామం, రామగిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
4) బండారు అనిల్ కుమార్, బుడ్డప్ప నగర్, అనంతపురం టౌన్.
5) అది ఆంధ్ర మారుతి, రామగిరి గ్రామము మరియు మండలం
ఎవరైనా సరే అక్రమంగా దౌర్జన్యం చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము

## అధైర్య పడకండి ..అండగా ఉంటాం..!



ఆత్మకూరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
ఆత్మకూరుకు చెందిన వైఎస్సార్సీపి ఐదవ వార్డ్ నెంబర్ పెద్దన్న గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోమవారం పెద్దన్న ఇంటికి చేరుకొని పెద్దన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.
అదేవిధంగా ఆత్మకూరుకు చెందిన సీనియర్ నాయకులు ఆవుల ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంగా ఉండటంతో ప్రకాష్ రెడ్డి అన్న ఈశ్వర్ రెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఆగష్టు 11 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ. 23,98,490 రూపాయల 11 విడత సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## వై.ప్రణయ్ రెడ్డి పెళ్లి ఏర్పాటు ను పర్యవేక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి



అనంతపురం, ఆగష్టు 11 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి తనయుడు యువనేత ప్రణయ్ రెడ్డి వివాహ వేడుక ఈనెల 14వ తేదీన జరిగినన్న నేపథ్యంలో పెళ్లి శుభకార్యానికి వైసిపి పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి హాజరవుతున్న సందర్భంగా ఈ వివాహ వేడుకకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారన్న సమాచారం మేరకు పెళ్లి వేదిక ప్రాంగణాన్ని మరియు పెళ్లి వేడుక కు హాజరవుతున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసీపీ సమన్వయకర్త వై విశ్వేశ్వర రెడ్డి, పెళ్లి ఏర్పాట్లతో పాటు, భద్రతా ఏర్పాట్లు తదితర పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు.

## తిమ్మాపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి 10 వే రూ విరాళాన్ని అందజేసిన అనంత వాస్తవ్యులు



కూడేరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మైక్ సెట్ కోసం సోమవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ కమిటీ వారికి అనంతపురం వాస్తవ్యులు మాదాలపు మిత్రవింద భర్త క్రీ శే. గోపాల్ శెట్టి మరియు వారి కుమారులు శివ ప్రసాద్, అల్లుడు యోగాంజనేయులు, 10 వేల రూపాయలు వివరాలన్నీ అందజేశ-ారు. ఈ కార్యక్రమంలో ఎం. చిత్తరంజన్, పణిభూషణ్ హాజరయ్యారు.

## కమ్ముూరు, అరవకూరు గ్రామాల్లో పర్యటించిన ఫారెస్ట్ అధికారిని.. నీలవేణి



కూడేరు, ఆగష్టు 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కమ్ముూరు, అరవకూరు గ్రామాల్లో చిరుతల సంచరిస్తున్నట్లు ఆదివారం రోజున వచ్చిన కథనం మేరకు అటవీ శాఖ అధికారిని నీలవేణి ఆయా గ్రామస్తులతో కలిసి పర్యటించారు. గ్రామస్తులకు ఎక్కడైనా చిరుత సంచరిస్తున్నట్టు కనపడినా ఏమైనా జంతువుల్ని చంపినా మాకు వెంటనే సమాచారం అందచేయాలని ఆమె అన్నారు. గ్రామస్తులు పొలాల్లోకి వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారిణి నీలవేణి సూచించారు.







## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే



రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహాలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహాలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం



మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.



## మిగిలిన ఉప్మాతో టేస్టీగా బోండాలు, పిల్లలకు నచ్చేస్తాయి

ఇంట్లో ఉప్మా చేస్తే చాలా వరకు మిగిలిపోతుంది. కారణం ఎక్కువమందికి నచ్చకపోవడమే. అలా ఉప్మా మిగిలిపోయినప్పుడు పడేయకుండా బోండాలు చేసుకుని తింటే బావుంటాయి. పిల్లలకు ఇవి బాగా నచ్చుతాయి. ఉప్మా తినని పిల్లలకు ఇలా బోండాలు చేసి పెడితే తినేస్తారు. ఆలూ బోండాలాగే ఉప్మా బోండాలు కూడా చాలా రుచిగా వస్తాయి.

**కావాల్సిన పదార్థాలు**
**వండిన ఉప్మా - రెండు కప్పులు**
**బియ్యప్పిండి - రెండు స్పూన్లు**
**కారం - అర టీస్పూను**
**వాము - అర టీస్పూను**
**బేకింగ్ సొడా - పావు టీస్పూను**
**శెనగపిండి - ఒక కప్పు**
**నీళ్లు - తగినన్ని**
**ఉప్పు - రుచికి సరిపడా**
**నూనె - వేయిండానికి సరిపడా**
**కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు**

తయారీ ఇలా

1. ఉప్మా మీకు నచ్చిన విధంగా వండుకోవాలి. చల్లారాక వాటిని ఉండలుగా చుట్టుకోవాలి.
2. ఇప్పుడు ఒక గిన్నెలో శెనగపిండి, బేకింగ్ సోడా, బియ్యప్పిండి, వాము, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపాలి.
3. కొంచెం కొంచెం నీళ్లు కలుపుకుని ఉండలు కట్టకుండా కలపాలి. బోండాలు వేసుకోవడానికి వీలుగా చిక్కగా కలుపుకోవాలి.
4. కొత్తిమీర తరుగు కూడా వేసి బాగా కలపాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
6. నూనె వేడెక్కాక రుబ్బులో ముంచుకున్న ఉప్మా ఉండల్ని తీసి నూనెలో వేసి వేయించాలి.
7. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటే మంచి రుచిగా ఉంటాయి.

ఉప్మా అనే పదం ఉప్పు, మావు అనే రెండు తమిళ పదాల నుంచి పుట్టింది. అదే తెలుగు ఉప్మాగా మారింది. ఉప్మాను కొంతమంది బొంబాయి రవ్వతో చేస్తే, మరికొందరు గోధుమ నూకతో చేస్తారు. ఉప్మా తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల చాలా త్వరగా జీర్ణం కాదు. పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా మంచి ఎంపిక.

AP 4PG 12 08 2025 TUESDAY qxp_Layout 1 12-08-2025 05:35 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిసున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com